

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 162 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 13, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


రాష్ట్ర ప్రభుత్వం రాజీ పడిందా !

ఫోక్సో కేసులో పోకిరి వెధవ

కేసు విచారణ కీలక ఆధారాల సేకరణ ఏది

కేంద్రం పతారా వాడుతున్న "బండి"

ముందస్తు బెయిల్ కోసం ఉరుకులాడడం ఏంది

మైనర్ బాలిక అంటేనే కేసు కఠినంగా ఉంటుంది

బండి సాయి భగీరథ్ కేసు విషయంలో అలసత్వం పాటిస్తున్న అధికారులు

ఫోక్సో కేసులో బెయిల్ ఎలా మంజూరు చేస్తారు ?

సాయి భగీరథ్ బెయిల్ పిటిషన్‌లో విక్టీం తల్లి అని సంబోధించాడు

జోరు మీద ఉన్న బిజెపి సోషల్ మీడియా..

మైనర్ బాలికపై తీవ్రమైన ట్రోల్స్ చేస్తున్నారు

ఒక మైనర్ బాలికపై లెక్క లేనంత మంది దాడులు చేస్తున్నారు

డాక్టర్ బరిగెల శివ




# పోక్సో కేసులో.. పోకిరీల వాగుడు !

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

బండి సాయి భగీరథ్ పై నమోదు చేయబడిన పోక్సో కేసు విషయంలో విచారణ అధికారుల నిరసత్వాన్ని సహించేది లేదని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మందలించారు. మైనర్ బాలికకు న్యాయం చేయాల్సిన అధికారులు కేసు కట్టిన విధానంలో తీవ్రమైన తప్పిదాలకు పాల్పడ్డారని తెలంగాణ సమాజం దుమ్మెత్తి పోస్తుందన్నారు. మైనర్ బాలిక అంటేనే తెలిసి పొరపాటు చేసిందా తెలియక పొరపాటు చేసిందా అనేది ఏమీ ఉండదని బాలిక చదువుకుంటున్న ధృవపత్రాల పుట్టిన తేదీ ఆధారంగా 18 సంవత్సరాలు లోపు వయసు కలిగిన మైనర్ బాలికను పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన బండి సాయి భగీరథ్ కేసును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీట్ విచారణకు ఆదేశించడం విచారణ అధికారులు కేసు విచారణను వేగవంతం చేయడం కేసును అన్ని విధాలుగా బలపరుస్తున్నట్టు తెలంగాణ ప్రజలు నమ్ముతున్నట్లుగా భావిస్తున్నప్పటికిని కేసు కట్టిన విధానంలో జరిగిన లోపాలను సిట్ విచారణ అధికారులు సవరించాలని ఫోక్సో కేసుకు సంబంధించిన సెక్షన్స్ను కేసులో పొందుపరచాలని తద్వారా సీట్ విచారణ అధికారులు తెలంగాణ ప్రజలకు కావలసిన ధైర్యాన్ని ఇచ్చినవాళ్లు అవుతారన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేసు విషయంలో ఆలస్యం చేసిందని బాధితుని తండ్రి బండి సంజయ్ కేంద్ర సహాయక మంత్రిగా ఉంటున్నందున

- మిగతా 2లో..

## బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ

ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం నిర్వహించిన కేసీఆర్

పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం

పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఫోకస్

7



## పోస్టల్ శాఖ జీడీఎస్: మూడో మెరిట్ జాబితా విడుదల..

ఇండియా పోస్ట్ జీడీఎస్ మూడో మెరిట్ జాబితా విడుదల

దేశవ్యాప్తంగా 6,690 మంది అభ్యర్థుల ఎంపిక

ఆంధ్రప్రదేశ్‌లో 342, తెలంగాణలో 106 మందికి అవకాశం

మే 26 లోగా డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలి

7



## పెండింగ్ డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్: మంత్రి పొంగులేటి

7

హైదరాబాద్‌లో ఇళ్ళ స్థలాలు ఉంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి

## కోర్టుకు హాజరు కావాలంటూ కవితకు నోటీసులు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రైల్ రోకో కవితపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు

2





## పోక్సో కేసు: బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు

మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణల కేసు

నేటి మధ్యాహ్నం విచారణకు హాజరు కావాలని నోటీసులు

5

కేసును సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో పీజీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల




**హన్మకొండ, 12 మే 2026 (జై భీమ్ న్యూస్)**

పింగిలి గవర్నమెంట్ విమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో పీజీ మొదటి సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ సమయంలోనే పీజీ ఫలితాలను ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఫలితాల విడుదలకు కృషి చేసిన పరీక్షల నియంత్రణ విభాగం అధిపతి డాక్టర్ జి. సుహాసిని, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ పి. రాజిరెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి. సుహాసిని సబ్జెక్టుల వారీగా ఫలితాలను వెల్లడించారు. ఎం.ఏ ఇంగ్లీష్‌లో 16 మందికి 13 మంది ఉత్తీర్ణత సాధించి 82 శాతం ఫలితాలు నమోదయ్యాయి. తెలుగు విభాగంలో 26 మందికి 25 మంది ఉత్తీర్ణులై 97 శాతం, చరిత్ర విభాగంలో 25 మందికి 24 మంది ఉత్తీర్ణులై 96 శాతం ఫలితాలు వచ్చాయి. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో 12 మందికి 12 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించగా, ఎం.కాంలో 13 మందికి 12 మంది ఉత్తీర్ణులై 93 శాతం ఫలితాలు నమోదయ్యాయి. బాటనీ విభాగంలో 17 మందికి 16 మంది ఉత్తీర్ణులై 94 శాతం, కంప్యూటర్ సైన్స్‌లో 5 మందికి 5 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించారు. మైక్రో బయాలజీలో 21 మందికి 20 మంది ఉత్తీర్ణులై 96 శాతం, జువాలజీలో 47 మందికి 43 మంది ఉత్తీర్ణులై 92 శాతం ఫలితాలు నమోదయ్యాయని తెలిపారు. మొత్తం 182 మంది విద్యార్థుల్లో 170 మంది ఉత్తీర్ణులై 94 శాతం ఓవరాల్ ఫలితాలు సాధించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ జి. సుహాసిని, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ పి. రాజిరెడ్డి, ఇంగ్లీష్ విభాగాధిపతి పీడీ సుజాత, తెలుగు విభాగాధిపతి ఎస్. మధు, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సునీత, మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ రేణుక, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రామకృష్ణారెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పింగిళి కళాశాల విద్యార్థినికి లక్ష రూపాయల చెక్కు అందించిన సీఎం రేవంత్ రెడ్డి




**హన్మకొండ, 12 మే 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండకు చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని పి. శ్రీహితకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కును అందజేశారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవ కార్యక్రమంలో ఈ చెక్కును సీఎం అందించారు. 2023 సంవత్సరంలో పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో బీఎస్సీ మైక్రోబయాలజీ, కెమిస్ట్రీ, అప్లైడ్ న్యూట్రిషన్ గ్రూపులో విద్యనభ్యసించిన శ్రీహిత 9.65 సీజీపీఏతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఆమె ప్రతిభను గుర్తించి, ఉన్నత విద్యలో భాగంగా పాండిచ్చేరీ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సీటు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదివి మంచి గ్రేడులతో ఉత్తీర్ణులై, నేషనల్, సెంట్రల్ యూనివర్సిటీలలో పీజీ సీట్లు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ప్రోత్సాహక బహుమతి అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. శ్రీహిత సాధించిన ఈ ఘనత కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. శ్రీహితకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణతో పాటు అధ్యాపకులు పీడీ సుజాత, రేణుక, మధు, మమత, రాజేశ్వరి, శ్రీనివాస్, కవిత, రత్నమాల, సువర్ణ, రమేష్ కుమార్, బాలరాజు, సునీత, శ్రీలత, ఉదయశ్రీ, ప్రశాంతి, జ్యోతి, రాజిరెడ్డి, లకన్ సింగ్, జ్యోతిర్మయి, పద్మ, సుభాషిణి, ప్రతిభ, యుగంధర్ తదితరులు, బోధన--బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.ი

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదరను కలిసిన మైముదా

**హైదరాబాద్ : (జై భీమ్ న్యూస్)**



వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను హైదరాబాద్ లో అయన నివాసంలో ఇంటక్ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మైముదా కలిసి ఆశావర్కర్ల సమస్యలను వివరించారు.గత నాలుగు నెలలుగా ఆశా వర్కర్లకు వేతనాలు ఆలస్యంగా అందుతున్న విషయాన్ని, అలాగే ఆశా వర్కర్ల వేతన పెంపు అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందచేశారు.సంఘాలకు అతీతంగా ఆశా వర్కర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

# పోక్సో కేసులో పోకిరీల వాగుడు

మొదటి పేజీ తరువాయి

పోలీసులు కేసు కట్టే విషయం మొదలుకొని అరెస్టు చేసే విషయం వరకు నెమ్మదిని ప్రదర్శిస్తుండడమే కాకుండా దోషికి సహకరిస్తున్నారని తెలంగాణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు.ఫోక్సోకేసు అంటేనే దోషుడని పకడ్బందీగా శిక్షించే విధంగా పలు రకాల కఠినమైన సెక్షన్స్ తో కూడిన కేసు కట్టాల్సి ఉంటుందని అలాంటిది షేర్ బషీర్బాద్ పోలీసులు కేసును మొదటి నుండి నీరు కార్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజా సంఘాలు మహిళా సంఘాలు మైనార్టీ సంఘాలు చైల్డ్ వెల్ఫేర్ సంఘాలు తీవ్రంగా హెచ్చరిస్తున్నాయని గుర్తు చేశారు.మైనర్ బాలికకు అన్ని విధాలుగా రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారులు దోషుడు మధ్యంతర బేలు కోసం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం వరకు వెళ్లే విధంగా స్థానిక పోలీసులు సహకరిస్తున్నారని తీవ్ర విమర్శలు వస్తుండడంతో తట్టుకోలేని మహిళా సంఘాలు ఏకంగా పోలీస్ స్టేషన్ను ముట్టడి చేయడమే కాకుండా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన విధానం పోలీసుల అసమర్ధతకు దారితీస్తుందని గుర్తు చేశారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ జాతీయ ఏఐసిసి మాజీ కార్యవర్గ సభ్యుడు బక్క జంక్షన్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించిన తీరు ప్రజా సంఘాలను రాజకీయ సంఘాలను సిగ్గుపరిచిందని,ఉద్యమకారులను మేల్కొల్పిందని తెలిపారు.ఉద్యమాలు చేయాల్సిన విద్యార్థి నాయకులు ప్రజా సంఘాలు పౌర సంఘాలు లెఫ్ట్ సంఘాలు పలు రకాల రాజకీయ పార్టీలు మౌనాన్ని వహించడం వెనకాల బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా తన పలుకుబడిని ఉపయోగిస్తూ తన కుమారుని కేసు విషయమై మాట్లాడకుండా బీజేపీ పార్టీనే కాకుండా అన్ని పార్టీలను కట్టడి చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.పైగా తన కుమారుడు నిజంగా తప్పు చేస్తే క్షమించను అంటూ తన కొడుకుతో మధ్యస్థ బెయిల్ కోసం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయింపజేసి తదుపరి బహిరంగ ప్రకటన చేయడం విచారంగా ఉందన్నారు.బండి సంజయ్ మాట్లాడుతూ తనపై తన కుటుంబంపై కుట్రలు చేసిన వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరికలు జారీ చేసిన విధానం తెలంగాణ ప్రజలు ఏ విధంగా స్వీకరించాలో గమనించుకోవాలని తెలిపారు.బండి సంజయ్ తను మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఇప్పటివరకు ఎలాంటి పొరపాటు చేయలేదని రాజకీయపరంగా తీరికలేని సమయం గడపడం వల్ల తన కొడుక్కి టైం ఇవ్వలేకపోయాను అంటూ దేశ ప్రజలకు తెలియజేయడం అదేవిధంగా న్యాయస్థానం నుండి తన కొడుకు నిజాయితీగా బయటపడగలరని ధీమా వ్యక్తం చేస్తూ ఒక వేళా తన కొడుకు తప్పు చేసినట్లయితే క్షమించబోనని నీతి మాటలు ప్రజలకు తెలియజేయడం విడ్డూరంగా ఉందన్నారు.మరోవైపు బిజెపి మహిళా నేతలు మైనర్ బాలికపై అసత్య ప్రచారాలతో విరుచుకుపడుతున్న తీరును తెలంగాణ సమాజం క్షేత్రస్థాయిలో పసిగడుతుందని సంగతి కేంద్ర మంత్రి బండి సంజయ్ మర్చిపోకూడదని గుర్తు చేశారు.జాతీయస్థాయి నాయకునిగా గుర్తింపు పొందిన బండి సంజయ్ తన కుమారుని విషయంలో అంత నిజాయితీగా ఉన్నప్పుడు పోలీసు విచారణకు ఎందుకు హాజరు పరచడం లేదంటూ సూటిగా ప్రశ్నించారు.తన అనుచరులతో సోషల్ మీడియాలో మైనర్ బాలిక కుటుంబం పై ఎందుకు దాడి చేయిస్తున్నారు అంటూ సూటిగా నిలదీశారు.ఒకవైపు సిట్ అధికారులు కేసును విచారిస్తుండగా మైనర్ బాలికను బిజెపికి చెందిన సోషల్ మీడియా బెదిరింపులతో మానసికంగా వేధిస్తుండడం ఇదెక్కడి సంస్కారమో తెలంగాణ ప్రజలకు తెలియజెప్పాలని హెచ్చరించారు.తప్పు జరగలేదని బండి సంజయ్ నిర్ధారణకు వస్తున్నప్పుడు కేసు విచారణకు తన కుమారుడిని ఎందుకు హాజరు పరచడం లేదంటూ నిలదీశారు.ప్రజలకు ఒక సమాధానం చెబుతూ పార్టీ నేతలకు మరొక సమాధానం చెబుతూ తెలంగాణ ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని బండి సంజయ్ పై తీవ్రంగా విరుచుకుపడ్డారు.నిజం నిలకడగా బయటపడక తప్పదు అంటూ కేసులో ఎంతటి వాళ్లు ఉన్నా సిట్ అధికారులు బయటకు లాగుతారన్న సంగతిని బండి సంజయ్ తన అనుచరులు మర్చిపోకూడదని గుర్తు చేశారు.ప్రజలను బెదిరించినంత సులువుగా ఇతర పార్టీ నాయకులను బెదిరించినంత సులువుగా ప్రజలను అణిచి వేసినంత సులువుగా తెలంగాణ ప్రజల్ని మోసం చేసినంత సులువుగా తన కుమారుడు కేసుల నుండి తప్పించుకోవడం కుదరదంటూ గుర్తు చేశారు.ఇప్పటికే తెలంగాణ ప్రజల మనోభావాలు పూర్తిగా దెబ్బతిన్నాయని నిజమైన వాస్తవాలను బండి సంజయ్ దాయకుండా బయటపెట్టాలని సూటిగా డిమాండ్ చేశారు.జోరు మీదున్న బిజెపి సోషల్ మీడియా ఆగడాలు బండి సంజయ్ రాజకీయానికి తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తాయన్న సంగతిని మర్చిపోకూడదన్నారు.ఇదిలా ఉండగా కేసును విచారిస్తున్న సిట్ అధికారిని డీసీపీ రితిరాజ్ కేసు విచారణకు సంబంధించిన ప్రాథమిక వివరాలను తెలియజేస్తూ బండి సాయి భగీరథ్ పరారీలో ఉన్న విషయాన్ని మీడియా సమక్షంగా తెలియజేశారన్నారు.మూడు రోజులుగా దోషుడి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయబడి ఉండడంతో రోజువారీ సిడిఆర్ రికార్డులను పరిశీలిస్తున్నట్లు డిసిపి తెలియజేశారని గుర్తు చేశారు.నిందితుడి కోసం ప్రత్యేక బలగాలతో విచారిస్తున్నట్లుగా గాలింపు చేస్తున్నట్లుగా తెలియజేస్తూ నిందితున్ని కచ్చితంగా పట్టుకొని తీరుతామని తెలంగాణ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు తెలియజేశారని తెలిపారు.ఇప్పటికే బాధితురాలైన మైనర్ బాలికను తన తల్లి స్టేట్మెంట్లను డీసీపీ సిట్ అధికారుల సమక్షంలో రికార్డు చేశారని కేసు విచారణబట్టి మరొకసారి రికార్డ్ చేయాల్సి ఉంటుందని తెలంగాణ ప్రజలకు తెలియజేయడం కేసు విచారణను పకడ్బందీగా కొనసాగించే విధంగా తెలంగాణ ప్రజలకు నమ్మకం కల్పిస్తున్నట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు.మాట్లాడితే భగవంతుని పేరు ఉచ్చరిస్తూ నీతిమంతులమని ఉరకలేస్తున్న వ్యక్తులు కేసు విచారణ పక్కతోవ పట్టించడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే సాంకేతికంగా మైనర్ బాలిక వాట్సాప్ చాట్ ఆధారాలను తొలగించే విధంగా ఒక ప్రైవేటు సైబర్ టెక్నికల్ వ్యక్తితో సంప్రదింపులు జరిపిన విషయం తెలంగాణ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్లుగా తెలిపారు. కేసుకు సంబంధించి ఫోక్సో కేసు నమోదు కావడం చేత ఆధారాలను డిలీట్ చేయడం కుదరని సదరు సైబర్ టెక్నికల్ వ్యక్తి తెలియజేయడంతో చేసేది లేక కోర్టును ఆశ్రయించారని తెలిపారు.కోర్టుకు ఆశ్రయించిన విధానంలో రెస్పాండెంట్ నెంబర్ 2 అని సంబోధిస్తూ మైనర్ బాలిక తల్లిని ఎక్స్ ఎక్స్ ఎక్స్ గా సంబోధిస్తూ బాధితురాలి తల్లి అని బ్రాకెట్లో నమోదు చేసిన విధానం బండి సాయి భగీరథ్ తను ఉద్దేశపూర్వకంగా బలపరచుకున్న ప్రణాళికలను న్యాయస్థానాన్ని తప్పుతో పట్టించే విధంగా చేశాడని తీవ్రంగా దుయ్యబట్టారు.ముందస్తుగానే తన పలుకుబడిని ఉపయోగించుకొని కరీంనగర్ పోలీస్ స్టేషన్ లో పిటిషన్ పెట్టుకొని కేసు నమోదు చేయించుకొని నమోదు చేయించుకున్న కేసు ఆధారంగా మైనర్ బాలికను మైనర్ బాలిక తల్లిని బాధితురాలు అంటూ సంబోధించడం న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించే న్యాయవాదులు పసిగట్టాలన్నారు.మైనర్ బాలిక విషయంలో మంచి మాట్లాడిన చెడు మాట్లాడిన ఏది మాట్లాడిన మన ఇంట్ల ఒక ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఇదే స్థాయిలో విరుచుకుపడగలరా అంటూ ప్రతి ఒక్కరూ గుర్తుకు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ కు మహిళా సంఘాలు వెళ్లాయని కేసు కట్టిన విధానంపై కమిషనర్ తో సుదీర్ఘంగా చర్చించారని గుర్తు చేస్తూ మైనర్ బాలిక తల్లి ఇచ్చిన పిటిషన్ ఆధారంగా కట్టిన కేసులోని సెక్షన్లను మారుస్తూ మైనర్ బాలికలు సంబంధించిన అనుకూలమైన సెక్షన్స్ను పొందుపరచాలని మహిళా సంఘాలు కోరినట్లు తెలిపారు.ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం కేసు విషయంలో కేసు విచారణలో నెమ్మతత్వాన్ని సందర్శిస్తుందని స్టేషన్ అధికారులను పై అధికారులను కేసు విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కూడా మైనర్ బాలిక ప్రభావం పెద్ద ఎత్తున పడే ఆస్కారం ఉందని గుర్తు చేశారు.చట్టం అందరికీ సమానంగా పనిచేస్తుందని నిరూపించడం కోసం న్యాయస్థానాలు మైనర్ బాలికకు రక్షణగా నిలవాలని అవసరమైతే సుమోటో కేసుగా స్వీకరించి కేసును విచారించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని గుర్తు చేశారు.తప్పు చేసినవాడు పలుకువలు అడిగినవాడైతే ఎంతటి కేసులోనుండైనా తప్పించుకోగలమనే అహంకార దుర్బుద్ధి తొలగిపోయే విధంగా న్యాయస్థానాలు న్యాయమూర్తులు న్యాయవాదులు తెలంగాణ సమాజానికి కాకుండా యావత్ భారతదేశానికి బలమైన విశ్వాసాన్ని బలమైన సాంకేతాన్ని బలమైన నమ్మకాన్ని కల్పించాలని మైనర్ బాలిక తరపున సహాయపడాలని మైనర్ బాలిక కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు.జై భీమ్ సంస్థ అధినేతగా మైనర్ బాలిక పక్షాన తప్పకుండా నిలబడతామని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించాల్సిందేనట్టు మైనర్ బాలికకు అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# వర్ధన్నపేట మున్సిపల్‌లో అభివృద్ధి ఎక్కడ..?








### ప్రతి వార్డులో సమస్యలే... ప్రజలు తీవ్ర ఆగ్రహం..!

**వర్ధన్నపేట(జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట మున్సిపాలిటీలో అభివృద్ధి అనే మాట కేవలం సమావేశాలకే పరిమితమైందనే విమర్శలు ప్రజల నుంచి తీవ్రంగా వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో సమస్యలు పేరుకుపోతున్నా... వాటి పరిష్కారంపై మాత్రం పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన మున్సిపల్ వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక సమస్యను పరిష్కరించాల్సింది పోయి... మరో కొత్త సమస్యను సృష్టించే పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు, మురుగు నీటి దుర్వాసనలు, చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలు దాదాపు ప్రతి వార్డులో కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. మున్సిపల్ సిబ్బంది కొరతతో పనులు సక్రమంగా జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో "అభివృద్ధి" పేరుతో పెద్ద పెద్ద మాటలు చెప్పిన నాయకులు... ఇప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "ప్రతి వార్డు అభివృద్ధి చెందాలి... కానీ ఇప్పుడు ప్రతి వార్డు సమస్యల కేంద్రంగా మారింది" అని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఫీల్డ్‌లోకి రావడం లేదని, ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ప్రజలు చెబుతున్నారు. "ప్రజల సమస్యలు చూడని మున్సిపాలిటీకి ప్రజలు ఎందుకు పన్నులు చెల్లించాలి..?" అనే ప్రశ్న ఇప్పుడు బహిరంగంగా వినిపిస్తోంది. వర్ధన్నపేట మున్సిపల్ పాలకులు ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి ప్రతి వార్డులో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కోర్టుకు హాజరు కావాలంటూ కవితకు నోటీసులు

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రైల్ రోకో**
**కవితపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

విచారణకు రావాలంటూ సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు సమన్లు తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో కామారెడ్డిలో రైల్‌రోకో నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించడం, నిబంధనలను ఉల్లంఘించడం వంటి కారణాలతో ఆమెతో పాటు మరో 12 మందిపై రైల్వే యాక్ట్‌లోని యూ/సెక్షన్ 147, 74(ఏ) కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు కవితకు సమన్లు జారీ చేసింది. రేపు ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

## బండి భగీరథ్ దిష్టిబొమ్మ దగ్ధం

బండి భగీరథ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి - ఎస్ ఫ్ ఐ డిమాండ్




**తేదీ 12/మే/2026 కాకతీయ విశ్వవిద్యాలయం(జై భీమ్ న్యూస్)**

ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేయూ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు బిజెపి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి భగీరద్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ మాట్లాడుతూ ఈనెల ఎనిమిది న భాదిత మహిళ బండి భగీరద్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయించిన ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా పెద్దలకు చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బాధిత మహిళను హనీ ట్రాప్ పేరుతో మహిళలకు మచ్చ తేవడం బిజెపికి అలవాటేనని విమర్శించారు. మరియు బండి భగీరథ పై పోక్సో కేసు నమోదు చేసి నాలుగు రోజులు గడుస్తున్న ఇప్పటికి ఆయనను అరెస్టు చేయకపోవడం లోని అంతర్యం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే బండి భగీరద్ నీ అరెస్టు చేసి పదిహేడేళ్ల ఏళ్ల బాలికకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందనీ. అదేవిధంగా కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ నీ బర్త్ రఫ్ చేయాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్, బిరెడ్డి జస్వంత్, కమిటీ సభ్యులు మల్లేష్, సూరజ్, పవన్, నాగరాజు, అభిషేక్, అనూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్లో పోలీసు వాహనాల పాత విడిభాగాల వేలం

ఈ నెల 15న కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహణ
ఆసక్తి గల వారు పాల్గొనాలని సీపీ సన్ ప్రీత్ సింగ్ పిలుపు




**వరంగల్, 12 మే 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉపయోగించిన ప్రభుత్వ పోలీసు వాహనాలకు సంబంధించిన పాత విడిభాగాలను ఈ నెల 15వ తేదీ శుక్రవారం రోజున బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించే ఈ వేలంలో రిపేర్ చేయబడిన బ్యాటరీలు, వాడుకలో నుంచి తొలగించిన టైర్లు, పలు రకాల వాహనాల విడిభాగాలు మరియు ఇతర ఉపయోగించదగిన సామగ్రిని అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖలో వినియోగంలో ఉన్న వాహనాలకు సంబంధించిన పాత సామగ్రిని పారదర్శక విధానంలో వేలం వేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. వాహనాల రిపేర్, మెకానిక్ పనులు, ఆటోమొబైల్ వ్యాపారాలకు సంబంధించిన వ్యక్తులు, స్క్రాప్ డీలర్లు మరియు ఆసక్తి గల పౌరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. వేలం కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (ఎంటీవో)లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు సమయానికి హాజరై అవసరమైన వివరాలు తెలుసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 87126 85158, 9440242895, 9949568320 నంబర్లను సంప్రదించవచ్చని సీపీ తెలిపారు.

## నీట్ ప్రశ్నాపత్రం లీక్ దేశానికి సిగ్గుచేటు : కేటీఆర్

**హైద్రాబాద్, 12 మే 2026(జై భీమ్ న్యూస్)**



కే.టి.ఆర్ నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన పరిస్థితి రావడం దేశానికి సిగ్గుచేటని ఆయన అన్నారు. పగలూ రాత్రి కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడిందని కేటీఆర్ ఆరోపించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అందువల్లే మరోసారి ప్రశ్నాపత్రం లీక్ ఘటన చోటుచేసుకుందని విమర్శించారు. 2024లో జరిగిన నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటన నుంచి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని, అదే నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది కూడా ఘటన పునరావృతమైందన్నారు. జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న అసమర్థత విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షకు ముందు రోజే వందకు పైగా ప్రశ్నలు లీక్ కావడం వ్యవస్థలో ఉన్న లోపాలను బహిర్గతం చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని అన్నారు. ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ఘటన వెనుక ఎంత పెద్దవారి హస్తం ఉన్నా వారందరినీ గుర్తించి కఠినంగా శిక్షించాలని, పూర్తి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కేంద్రాన్ని కోరారు.

## శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళను మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్ఆర్ గారిని కలిసిన గుడ్ల శ్రీనివాస్ మహారాజ్





**మహేశ్వరం(జై భీమ్ న్యూస్)**

మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ ఈ రోజు జీహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళను మర్యాదపూర్వకంగా కలిసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. వివిధ కార్పొరేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీహెచ్ఎంసీలో అందిస్తున్న విధంగా సమాన వేతనాలు ఇక్కడి కార్మికులకు కూడా అందించాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రకళకు బొకే అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్ఆర్ గారిని కలిసి పలు ప్రజా సమస్యలు, కార్మికుల అంశాలు మరియు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రే రమేష్, కర్రే ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథ్‌ను అరెస్ట్ చేయాలి

మైనర్ బాలికకు న్యాయం చేయాలి
కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవి నుండి తొలగియాలి
హనుమకొండ అదాలత్ జంక్షన్ లో పి డి ఎస్ యూ మరియు డి ఎస్ ఏ ఆధ్వర్యంలో బండి సంజయ్ బండి సాయి భగీరథ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది




**12/మే /2026(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

ఈరోజు హనుమకొండలోని సుబేదారి జంక్షన్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మరియు డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేంద్ర రక్షణ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కొడుకు బండి సాయి భగీరథ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా డిఎస్ఏ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కామగొని శ్రావణ్, పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ మైనర్ బాలికపై హత్యాచారానికి పాల్పడిన కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు ప్రతిరోజు భారతమాత గురించి మాట్లాడే బీజేపీ నాయకులు మరియు బండి సంజయ్ బాధితురాలు కూడా భారతమాతే అనే విషయం మరిచారా అని విమర్శించారు బిజెపి పార్టీ రేపిస్టులకు నిందితులకు వేదికగా మారిందని రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటు అన్నారు ఈ దేశ రక్షణ సహాయక శాఖ మంత్రి కుటుంబమే రేవులకు పాల్పడుతుంటే ఈ దేశ మహిళలకు బండి సంజయ్ రక్షణ కల్పించలేదని స్పష్టంగా అర్థమవుతుంది అంతేకాకుండా ఇలాంటి ఘటనకు మంత్రి కొడుకే పాలు పడి ఈ దేశమే తలదించుకునే విధంగా వివరించడం సిగ్గుచేటు తక్షణమే కేంద్ర స్పందించి వెంటనే బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించాల్సింది పోయి తన కొడుకే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడితే బండి సంజయ్ ఏం చేస్తున్నాడు పేదవాళ్లకు ఒక న్యాయం రాజకీయ నాయకులకు న్యాయమా అని ప్రశ్నించారు రాష్ట్ర ముఖ్యమంత్రి బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేసి జైలుకు పంపే దిశగా చర్యలు తీసుకోవాలని మైనర్ బాలికకు న్యాయం చేయాలని కోరారు లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మరియు పిడిఎస్యూ జిల్లా కార్యవర్గ సభ్యులు వంగేటి మోహన్, నాయకులు బన్నీ, రమణ రాంబాబు డిఎస్ఏ కో - కన్వీనర్ వెంకటేష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## నీట్ ను రద్దు చేయడం కాదు..

### సమగ్ర విచారణ జరిపించాలి : డాక్టర్ జట్టి రాజేందర్

దేశంలో ఓటు చోరీ, పేపర్ చోరీలు జరుగుతున్నాయంటూ కేంద్రంపై విమర్శలు

**వరంగల్, 12 మే 2026 (జై భీమ్ న్యూస్)**



దేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రవేశ పరీక్షల్లో ఒకటైన నీట్ పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్వీ కేయూ ఇంచార్జి డాక్టర్ జట్టి రాజేందర్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేయడం పరిష్కారం కాదని, లీక్ ఘటన వెనుక ఉన్న అసలు కారణాలను వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం రెండు ప్రధాన చోరీలు జరుగుతున్నాయని, ఒకటి ఓట్ల చోరీ కాగా మరొకటి ప్రశ్నాపత్రాల చోరీ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్యలో ప్రవేశం కోసం ఎంతో కష్టపడి సిద్ధమవుతున్న నీట్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఎ) ఈ నెల 3వ తేదీన నిర్వహించిందని తెలిపారు. అయితే పరీక్షకు రెండు రోజుల ముందే ప్రశ్నాపత్రం లీక్ కావడం వల్ల రాత్రింబవళ్లు శ్రమించి చదివిన విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు నిద్రలేని రాత్రులు గడుపుతూ పరీక్షలకు సిద్ధమవుతుంటే, కేంద్ర ప్రభుత్వం మాత్రం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వంలో మేధాశక్తి అభివృద్ధి కంటే పేపర్లు లీక్ చేసే వ్యవస్థ పెరిగిందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని, వారి భవిష్యత్తు ప్రమాదంలో పడిందని పేర్కొన్నారు. దేశంలో ఇప్పటికే నిరుద్యోగ సమస్య తీవ్రమైందని, ఉద్యోగాలు లేక యువత ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. నీట్ మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా అనేక పోటీ పరీక్షలు లీకులు, అవినీతి, స్కామ్‌లతో నడుస్తున్నాయని విమర్శించారు. పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటోందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలని, పేపర్ లీక్ ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లీక్‌కు కారణమైన అధికారులు, నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. మోదీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించిన ఆయన, విద్యార్థులకు నాణ్యమైన విద్య లేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, మహిళలకు భద్రత కరువైందని, పేదలకు భరోసా లేకుండా పోయిందని అన్నారు. రైతులకు సరిపడా ఎరువులు అందడం లేదని, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు.

## జనగణన-2027 సర్వే పనులను పరిశీలించిన తహశీల్దార్ కిరణ్ కుమార్ పూజారి

**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, 12 మే 2026(జై భీమ్ న్యూస్)**



జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా హసన్‌పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో నిర్వహిస్తున్న ఇండ్ల గుర్తింపు (హౌస్ లిస్టింగ్ బ్లాక్స్) క్షేత్ర స్థాయి సర్వే పనులను మండల తహశీల్దార్ పూజారి కిరణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బృందం పనితీరును పరిశీలించిన తహశీల్దార్, ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ప్రజలకు జనగణన ప్రాముఖ్యతపై సరైన అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా, నిర్దిష్ట గడువులోగా సర్వే పూర్తి చేయాలని అధికారులకు, ఉపాధ్యాయ బృందానికి ఆదేశాలు జారీ చేశారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వానికి అందించే గణాంకాలు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు ఎంతో కీలకమని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలనలో మండల గణాంక అధికారి రోజా, జీపీవో ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి రవీందర్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# "యువ దేశం భారతదేశం" - టీజీసీహెచ్ఈ చైర్మన్ ఆచార్య వి.బాలకిష్టా రెడ్డి





**కేయూ క్యాంపస్ / జై భీమ్ న్యూస్ :**


"యువ దేశం భారతదేశం" అని తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం కాంపిటేటివ్ కోచింగ్ సెల్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల రెండవ రోజు పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచంలో పోటీ అనివార్యమైందని, ఒక్కో ఉద్యోగానికి వందలాది మంది పోటీ పడుతున్నారని తెలిపారు. సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్, విశ్లేషణ, సమస్య పరిష్కార నైపుణ్యాలు వంటి సాఫ్ట్ స్కిల్స్ కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. "ఉద్యోగాలు లేవు" అని నిరుత్సాహపడకుండా, ప్రతి రంగంలో ఉన్న అవకాశాలను గుర్తించి, ఆ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విమానయాన రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ విద్యార్థులకు మంచి మేధస్సు, సామర్థ్యం ఉన్నాయని, తమ శక్తి, యుక్తులను పోటీ పరీక్షలపై కేంద్రీకరించాలని సూచించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థుల కోసం కేంద్ర గ్రంథాలయ పనివేళలను పెంచడంతో పాటు, అవసరమైన వనరులు, నిధులను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు విశ్వవిద్యాలయం సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను ఉన్నతంగా నిర్దేశించుకోవాలని, కోర్సు పూర్తయ్యేలోపే ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. కాంపిటేటివ్ కోచింగ్ సెల్



సంచాలకులు డాక్టర్ టి. నాగయ్య మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల ద్వారా గతంలో అనేక మంది విద్యార్థులు పోలీసు నియామకాలలో ఎంపికయ్యారని తెలిపారు. ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ విధానాల్లో నిపుణులచే పేపర్-×, జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ తదితర అంశాల్లో సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌కు తెలంగాణ ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు









**నర్సంపేట, 12 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేట ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్‌కు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల కార్యక్రమం"లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారంతో పాటు కళాశాల అభివృద్ధి కోసం రూ. 1 లక్షల చెక్కు మరియు వ్యక్తిగత ప్రోత్సాహకంగా రూ. 10 వేల నగదు చెక్కును అందజేయడం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ, ఈ పురస్కారం తన వ్యక్తిగత విజయమే కాకుండా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలు కూడా సంకల్పం, క్రమశిక్షణ, సమిష్టి కృషితో రాష్ట్రంలో ఆదర్శ విద్యాసంస్థలుగా నిలవగలవని తమ కళాశాల నిరూపించిందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యత మాత్రమే కాకుండా లక్ష్యమని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగునింపే విద్యా దీపంగా కళాశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, సాంకేతిక వనరులు, పరిశోధన, విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాల్లో కళాశాలను తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ కళాశాలగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. విద్యార్థుల కలలను నిజం చేయడం కోసం అధ్యాపక బృందంతో కలిసి మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సంపేటను రాష్ట్రంలోనే అత్యుత్తమ విద్యాసంస్థగా నిలబెట్టడం తన లక్ష్యమని చెప్పారు. విద్య, విలువలు, విజన్ అనే మూడు అంశాల ఆధారంగా కళాశాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ ప్రతి తరగతి గదిని స్ఫూర్తి కేంద్రంగా, ప్రతి విద్యార్థిని నాయకుడిగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తామని తెలిపారు. పోటీ పరీక్షల శిక్షణ, డిజిటల్ లెర్నింగ్, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, ఉన్నత విద్యాశాఖ అధికారులకు, అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రొఫెసర్ మల్లం నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ ఎన్. రవి





**హన్మకొండ, 12 మే 2026(జై భీమ్ న్యూస్)**

మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులను, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు, నందనంలోని మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత మేర ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేశారో, ఇంకా ఎంత నిల్వలో ఉందో, కొనుగోలు ప్రక్రియ ఏ దశలో ఉందో నిర్వాహకులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచిన ధాన్యాన్ని, మొక్కజొన్నను స్వయంగా పరిశీలించిన అదనపు కలెక్టర్, అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బస్తాల్లో నింపిన ధాన్యం, మక్కల నాణ్యతను పరిశీలించడంతో పాటు, కొనుగోలు అనంతరం తరలింపు ప్రక్రియపై కూడా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ధాన్యం, మొక్కజొన్నను త్వరితగతిన కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు ఎక్కువ రోజులు ఎదురుచూడకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు, మొక్కజొన్నను సంబంధిత గోదాములకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు, నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు - అన్నప్రసాద వితరణ



**వరంగల్, 12 మే 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమాన్ జయంతి సందర్భంగా కరీమాబాద్ ప్రాంతంలోని ఉర్సు దర్గా ఆటో స్టాండ్ ఆవరణంలో ప్రముఖ న్యాయవాది, సీనియర్ జర్నలిస్టు చీర భరత్ కుమార్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ గురు స్వాములు చీర భరత్ కుమార్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు హాజరై ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. వేదికను పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా, ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో ప్రాంతమంతా మార్మోగి భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. చిన్నారులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు ఆలపిస్తూ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ సాదరంగా ప్రసాదం అందజేసి నిర్వాహకులు తమ సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఆంజనేయస్వామి భక్తి, ధైర్యం, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు గజ్జల చంద్రమోహన్, పరిమళ సాంబమూర్తి, కనుకుంట్ల హరిప్రసాద్, చీర అశోక్, మూసిపట్ల వెంకటగిరిదర్‌లతో పాటు పలువురు భక్తులు, యువకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను స్థానికులు అభినందించారు.

# ఇంటర్‌లో రాష్ట్ర రికార్డు సృష్టించిన ఆదిత్యకు సీఎం చేతుల మీదుగా లక్ష రూపాయల పురస్కారం




**హన్మకొండ, 12 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాశాఖ చరిత్రలో హసన్‌పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరో సువర్ణ అధ్యాయాన్ని లిఖించింది. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ (ఇంగ్లీష్ మీడియం) విభాగంలో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అరుదైన ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థి యం. ఆదిత్య అత్యున్నత గుర్తింపును అందుకున్నాడు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి ఆదిత్యను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి అసాధారణ ప్రతిభను కొనియాడుతూ ప్రభుత్వం తరఫున రూ. 1,00,000 నగదు బహుమతిని చెక్కు రూపంలో అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ స్థాయి పురస్కారం అందుకోవడం జిల్లా విద్యారంగానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాధికారి మరియు ఆర్‌జేడీ ఏ. గోపాల్ మాట్లాడుతూ, "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతుందనే విషయానికి ఆదిత్య సాధించిన ఫలితమే నిదర్శనం. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థి లక్ష రూపాయల పురస్కారం అందుకోవడం జిల్లాకే గర్వకారణం. హసన్‌పర్తి కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందానికి హృదయపూర్వక అభినందనలు" అని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థి రాష్ట్ర స్థాయిలో 'ఒకే ఒక్కడు'గా నిలవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ బి. సునీత ఆనందం వ్యక్తం చేశారు. "ఆదిత్య విజయం కేవలం ఆ విద్యార్థిదే కాదు, మా కళాశాల క్రమశిక్షణకు, అధ్యాపక బృందం కఠోర శ్రమకు దక్కిన గౌరవం. ముఖ్యమంత్రి చేతుల మీదుగా లక్ష రూపాయల ప్రోత్సాహకం అందుకోవడం మా కళాశాల కీర్తి కిరీటంలో మరో మణిహారం" అని అన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకుని కళాశాలకు తిరిగి వచ్చిన ఆదిత్యకు కళాశాల అభివృద్ధి కమిటీ బాధ్యులు చకిలం రాజేశ్వర్ రావు, అధ్యాపక బృందం ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి అభినందనలు తెలియజేస్తూ విద్యార్థి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరి ప్రసాద్, సరిత, శ్రీనివాస్, సుమలత, డా. పద్మారాణి, సాయి ప్రసాద్, సైదులా సాహెబ్, డి. వెంకట కృష్ణ, ఎస్. శివశంకర్, డా. ఆర్. విజయ్ కుమార్, డా. ఏ. సత్యనారాయణ మూర్తి, రవి ప్రకాష్ తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.


# పోక్సో కేసు: బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. మైనర్ బాలికపై లైంగిక దాడి చేశాడనే ఆరోపణలతో అతనిపై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విచారణకు హాజరు కావాలంటూ సిట్ నోటీసులు పంపించింది. నేటి మధ్యాహ్నం రెండు గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. బండి భగీరథ్ కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీరియస్‌గా తీసుకుంది. కేసు విచారణ పారదర్శకంగా జరగాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీని ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసు సిట్ విచారిస్తోంది. బండి భగీరథ్?పై బాధితురాలి తల్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. మరోవైపు, తనను హనీట్రాప్ చేశారని బండి భగీరథ్ కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని సందర్శించిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమలాదేవి



**వరంగల్, 12 మే 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన శ్రీ భద్రకాళీ దేవస్థానంను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమలాదేవి మంగళవారం మధ్యాహ్నం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన జస్టిస్ తిరుమలాదేవికి ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వరరావు, సిరివోలు శ్రీధర్‌రావు మరియు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు భద్రకాళి శేష ఆధ్వర్యంలో అర్చకులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు విజయ్ కుమార్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇక దేవాలయంలో హనుమాన్ జన్మోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. భద్రకాళి దేవాలయ దత్తత ఆలయమైన శ్రీ చెరువులో ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం హోమ కార్యక్రమం చేపట్టారు. తర్వాత భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వివరాలను దేవాలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత ఒక ప్రకటనలో తెలిపారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం : వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**హనంకొండ / జై భీమ్ న్యూస్ :**

సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం లాంటిదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు రూ.6 లక్షల 33 వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అవసరాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందుతున్నదని తెలిపారు. అర్హులైన వారు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నుంచి సహాయం అందుతుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ పేర్కొన్నారు. ప్రతి అర్హుడూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డా. కడియం కావ్య కోరారు.




కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో నిర్వహించాల్సిన పీజీ, ఎంబీఏ, ఎంసీఏ , బి.ఎడ్ నాల్గవ సెమిస్టర్ పరీక్షలను పునః షెడ్యూల్ చేసినట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, మే 13 మధ్యాహ్నం నుండి విశ్వవిద్యాలయ హాస్టళ్లు , మెస్ లు ముసి వేస్తునట్టు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు

# కో-ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో అత్యాధునిక పరికరాల ప్రారంభోత్సవం

**కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

ప్రజా పాలన ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ కో-ఎడ్యుకేషన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో రూసా ప్రాజెక్టు ద్వారా కొనుగోలు చేసిన అత్యాధునిక త్రీడీ ప్రింటింగ్ మరియు స్కానింగ్ పరికరాలను కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చాడా రాధిక ఆహ్వానం పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఓఎస్డీ ప్రొఫెసర్ వెంకటరమణ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభించిన ఫ్రాక్టల్ వర్క్స్ సంస్థకు చెందిన "వాల్టర్ 300 ఏఎల్ఎఫ్ " అత్యాధునిక ఇండస్ట్రియల్ త్రీడీ ప్రింటర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు రూ.15,51,735 వ్యయంతో కొనుగోలు చేసిన ఈ యంత్రం "లేయర్ లెస్" సాంకేతికతను ఉపయోగించి అత్యంత ఖచ్చితత్వంతో నునుపైన ప్లాస్టిక్, మెటల్ భాగాలను వేగంగా తయారు చేయగలదు. ముఖ్యంగా ఆటోమోటివ్, ఏరోస్పేస్, మెడికల్ రంగాలలో ప్రోటోటైపింగ్ , క్లిష్టమైన భాగాల తయారీలో ఇది ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు తెలిపారు. అలాగే రూ.7,08,000 వ్యయంతో కొనుగోలు చేసిన ఆర్‌పి ఫిలమెంట్ ఎక్స్ట్రూడర్ యంత్రం ద్వారా త్రీడీ ప్రింటింగ్‌కు అవసరమైన పీఎల్ఏ, ఏబీఎస్, నైలాన్ వంటి ప్లాస్టిక్ ఫిలమెంట్‌లను ప్లాస్టిక్ పెల్లెట్స్ లేదా వేస్ట్ ప్లాస్టిక్ నుండి స్వయంగా తయారు చేసుకునే సౌకర్యం లభించనుంది. ఈ యంత్రం 300తీజ నుంచి 450తీజ వరకు పనిచేసి 1.75 ఎంఎం ఫిలమెంట్‌ను అత్యంత కచ్చితత్వంతో ఉత్పత్తి చేయగలదని వివరించారు. ఇక రూ.1,68,740 వ్యయంతో కొనుగోలు చేసిన ఐన్‌స్టార్ త్రీడీ స్కానర్ ద్వారా భౌతిక వస్తువులను డిజిటల్ త్రీడీ నమూనాలుగా మార్చవచ్చని తెలిపారు. ఇది విద్యా, డిజైన్, రివర్స్ ఇంజనీరింగ్ రంగాలలో విద్యార్థులకు, పరిశోధకులకు ఎంతో ఉపయోగపడనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక విద్యలో ఆధునిక పరికరాల వినియోగం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఏ. రంజిత్ కుమార్, ఆర్. దయాకర్‌తో పాటు నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక పరికరాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనాభిరుచిని పెంపొందించడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కీలకంగా నిలవనున్నాయి. దీంతో విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం మరింత విస్తరించి, భవిష్యత్తు సాంకేతిక రంగాలలో మెరుగైన అవకాశాలు లభించనున్నాయి.



# ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తోంది






**పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి**
**టీజీసీఎచ్ఈ చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి**

**కేయూ క్యాంపస్ / జై భీమ్ న్యూస్ :**

ప్రపంచ దేశాలు నేడు భారతదేశాన్ని ఆశాజనకంగా చూస్తున్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటే విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ సెల్ కార్యాలయం, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల రెండో రోజు మెగా జాబ్ మేళాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డా. చిర్రా రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆచార్య బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల సిలబస్‌లో సమగ్ర మార్పులు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి కోర్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన కల్పించే విధంగా సిలబస్ రూపకల్పన జరుగుతోందని పేర్కొన్నారు. డిగ్రీ విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కూడా సమానంగా అవసరమని, ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కొనే సామర్థ్యాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, వేగంగా మారుతున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా విద్యార్థులు ప్రత్యేక నైపుణ్యాలను అలవరచుకోవాలని అన్నారు. 2047 నాటికి "వికసిత్ భారత్" , "రైజింగ్ తెలంగాణ" లక్ష్యాల సాధనలో విశ్వవిద్యాలయ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డా. చిర్రా రాజు మాట్లాడుతూ, ఇప్పటివరకు మూడు విడతల్లో నిర్వహించిన ప్రాంగణ నియామకాల ద్వారా సుమారు 1,300 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో 12 ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయని, సుమారు 350 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 110 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వివిధ సంస్థల మానవ వనరుల విభాగాల ప్రతినిధులను, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను విశ్వవిద్యాలయ అధికారులు అభినందించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సంతోష్, కామర్స్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. ప్రగతి, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు రాకేష్, నందీశ్వర్, అరుణ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసే దిశగా ఇలాంటి మెగా జాబ్ మేళాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయి. కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్‌కు కొత్త దారులు చూపిస్తూ, తెలంగాణ యువతను జాతీయ-- అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దుతున్నాయి.



# ముస్తాలపల్లి ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్





**పరకాల / జై భీమ్ న్యూస్ :**

పరకాల నియోజకవర్గంలోని ముస్తాలపల్లి గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, తెలంగాణ రాష్ట్ర చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకులు క్రాంతి, ఆరెల్లి రవి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల అభివృద్ధి ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముస్తాలపల్లి గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవం ఆధ్యాత్మిక వేడుకగా మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఐక్యతా కార్యక్రమంగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాభివృద్ధి, సామాజిక సమైక్యతకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కట్టుబడి ఉన్నదనే సందేశం ప్రజల్లోకి వెళ్లింది.

# ఆత్మహత్య చేసుకుని చచ్చిపోతా

'పెద్ది' టీమ్ కు రామ్ చరణ్ అభిమాని లేఖ
పెద్ది' సినిమా ప్రమోషన్స్‌పై అభిమాని తీవ్ర ఆవేదన
ప్రమోషన్స్ ప్రారంభించకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ లేఖ
సోషల్ మీడియాలో వైరల్ అయిన అభిమాని చేతిరాత లేఖ
హ్యాష్‌ట్యాగ్‌తో ఫ్యాన్స్ నిరసన
గేమ్ ఛేంజర్ తర్వాత భారీ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'పై నెలకొన్న స్తబ్దత ఒక అభిమానిని తీవ్ర ఆవేదనకు గురిచేసింది. సినిమా ప్రమోషన్లు ప్రారంభించకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ ఓ అభిమాని చేతితో రాసిన లేఖ ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ లేఖతో చిత్ర బృందంపై అభిమానులు తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నారు. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో స్పోర్ట్స్ డ్రామాగా 'పెద్ది' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మే 18న ముంబైలో ట్రైలర్ లాంచ్‌కు సన్నాహాలు జరుగుతున్నప్పటికీ, ప్రమోషన్ల విషయంలో చిత్ర యూనిట్ మౌనంగా ఉండటం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఓ అభిమాని రాసిన లేఖ వైరల్‌గా మారింది. "నా వ్యక్తిగత జీవితంలోని కష్టాల కన్నా 'పెద్ది' సినిమా విషయంలో ఈ నిశ్శబ్దం నన్ను మానసికంగా కుంగదీస్తోంది. 'గేమ్ ఛేంజర్'తో నిరాశ చెందిన అభిమానులను మళ్లీ నిర్లక్ష్యం చేస్తున్నారు. వెంటనే ప్రమోషన్స్ మొదలుపెట్టకపోతే ఒక అభిమానిగా ఉరి వేసుకుని చనిపోతాను" అంటూ ఆ లేఖలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ లేఖతో పాటు చెఝెనెవఖజూ్రావఎఎఆ హ్యాష్‌ట్యాగ్‌తో అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రామ్ చరణ్ నుంచి మరో భారీ విజయాన్ని ఆశిస్తున్న ఫ్యాన్స్, 'గేమ్ ఛేంజర్' ఫలితంతో నిరాశలో ఉన్నారు. ఈ క్రమంలో 'పెద్ది'పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అయితే ప్రమోషనల్ కంటెంట్ లేకపోవడంతో ఓవర్సీస్ బుకింగ్స్‌పై కూడా ప్రభావం పడుతోందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. చిత్ర బృందం త్వరలో ఏ.ఆర్. రెహమాన్‌తో ఓ గ్రాండ్ మ్యూజికల్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అభిమాని లేఖలోని ఆవేదనను అర్థం చేసుకుని, చిత్ర యూనిట్ ప్రమోషన్లను వేగవంతం చేయాలని పలువురు కోరుతున్నారు.

## వేసవిలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా కనిపెట్టాలి : డాక్టర్ అనితా రెడ్డి

హనంకొండ / జై భీమ్ న్యూస్ :



వేసవి సెలవుల సమయంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారి భద్రత , భవిష్యత్తు పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి సూచించారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఈత పేరుతో చెరువులు, కుంటలు, జలాశయాల వద్దకు వెళ్లి ప్రాణాపాయ పరిస్థితులకు గురయ్యే ప్రమాదం ఉన్నందున తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. అలాగే మైనర్ పిల్లలు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వారికి వాహనాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. పిల్లల చదువు, అలవాట్లు, స్నేహ సంబంధాల పట్ల కుటుంబ పెద్దలు జాగ్రత్త తీసుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ప్రవర్తన, మాట్లాడే తీరు పిల్లల వ్యక్తిత్వంపై ప్రభావం చూపుతుందని, అందువల్ల పెద్దలు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించి వారితో సాన్నిహిత్యం పెంపొందించుకోవాలని, లేకపోతే పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలై ఒంటరితనానికి గురై చెడు ఆలోచనలు, చెడు సావాసాలకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వేసవి సెలవులు పిల్లలకు ఆనందదాయకంగా, ఆహ్లాదకర వాతావరణంలో గడిచేలా కుటుంబ సభ్యులు కృషి చేయాలని కోరారు. అలాగే మహిళలు, పురుషులు పరస్పర అవగాహనతో మెలిగి కుటుంబాల్లో సమస్యలు తలెత్తకుండా బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. కుటుంబంలో వృద్ధుల పట్ల గౌరవభావం కలిగేలా పిల్లలకు చిన్ననాటి నుంచే మంచి అలవాట్లు, మంచి నడవడిక నేర్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కుటుంబం చేతుల్లోనే ఉందని, తల్లిదండ్రుల ప్రేమ, పర్యవేక్షణ, మార్గనిర్దేశం పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతాయని డాక్టర్ అనితా రెడ్డి పేర్కొన్నారు. వేసవి సెలవులను పిల్లల అభివృద్ధికి, కుటుంబ బంధాల బలోపేతానికి ఉపయోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## పోస్టల్ శాఖ జీడీఎస్: మూడో మెరిట్ జాబితా విడుదల..

ఇండియా పోస్ట్ జీడీఎస్ మూడో మెరిట్ జాబితా విడుదల
దేశవ్యాప్తంగా 6,690 మంది అభ్యర్థుల ఎంపిక
ఆంధ్రప్రదేశ్‌లో 342, తెలంగాణలో 106 మందికి అవకాశం
మే 26 లోగా డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలి

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

భారత తపాలా శాఖ (India Post) గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) పోస్టుల భర్తీ ప్రక్రియలో మరో కీలక ముందడుగు వేసింది. దేశవ్యాప్తంగా 28,636 జీడీఎస్ ఖాళీల భర్తీకి సంబంధించి మూడో మెరిట్ జాబితాను (సప్లిమెంటరీ లిస్ట్–III) సోమవారం విడుదల చేసింది. జనవరి 2026 షెడ్యూల్‌లో భాగంగా చేపట్టిన ఈ నియామక ప్రక్రియలో, మొదటి రెండు జాబితాల తర్వాత మిగిలిపోయిన ఖాళీలను ఈ జాబితాతో భర్తీ చేయనున్నారు. ఈ మూడో జాబితాలో దేశవ్యాప్తంగా మొత్తం 6,690 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 342 మంది, తెలంగాణ నుంచి 106 మంది చోటు దక్కించుకున్నారు. ఎంపికైన అభ్యర్థులు తమ అధికారిక ధ్రువపత్రాల పరిశీలన (డాక్యుమెంట్ వెరిఫికేషన్) ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. జాబితాలో ఎంపికైన అభ్యర్థులు మే 26, 2026 లోపు తమకు కేటాయించిన డివిజనల్ కార్యాలయానికి హాజరు కావాలి. "షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులు తమ పత్రాలను ధృవీకరించుకోవాలి. అన్ని సంబంధిత పత్రాల అసలు ప్రతులు మరియు రెండు సెట్ల ఫోటోకాపీలతో హాజరు కావాలి" అని అధికారిక నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. గడువులోగా వెరిఫికేషన్‌కు హాజరుకాని పక్షంలో వారి అభ్యర్థిత్వం రద్దవుతుంది. పదో తరగతి మార్కుల ఆధారంగా, ఎలాంటి రాతపరీక్ష లేకుండా మెరిట్ ప్రాతిపదికన ఈ ఎంపికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ –indiapostgdsonline.gov.in`లో చెక్ చేసుకోవచ్చు.

## ప్రారంభమైన 'ఔషధి ఎక్స్‌ప్రెస్'.. దేశంలోనే తొలి ఫార్మసీ రైలు!

ఔషధి ఎక్స్‌ప్రెస్ పేరుతో దేశంలోనే తొలి ఫార్మసీ రైలు ప్రారంభం
హైదరాబాద్ నుంచి ముంబై పోర్టుకు ఔషధాల సురక్షిత రవాణా
అత్యాధునిక కోల్డ్ స్టోరేజీతో మందుల నాణ్యతకు పూర్తి భరోసా
తెలంగాణ ఫార్మా రంగానికి ఇదొక లైఫ్ లైన్ అని తెలిపిన కిషన్ రెడ్డి
పీఎం గతిశక్తి కార్యక్రమంలో భాగంగా ఈ వినూత్న ప్రయోగం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



భారతీయ రైల్వే మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. హైదరాబాద్ నుంచి ఔషధాలను సురక్షితంగా ఎగుమతి చేసేందుకు 'ఔషధి ఎక్స్‌ప్రెస్' పేరుతో దేశంలోనే మొట్టమొదటి ఫార్మసీ రైలును అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్రత్యేక రైలు ఈ నెల 2వ తేదీన హైదరాబాద్ నుంచి ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్టుకు తన తొలి యాత్రను విజయవంతంగా పూర్తి చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఔషధాలను వాటి నాణ్యత ఏమాత్రం దెబ్బతినకుండా నిర్ణీత ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడం అత్యంత కీలకం. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ రైలులో అత్యాధునిక కోల్డ్ స్టోరేజీ కంటైనర్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల హైదరాబాద్‌లోని వందలాది ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను సురక్షితంగా, వేగంగా ముంబై పోర్టుకు చేరవేసి, అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేయడం సులభతరం అవుతుంది. గతంలో రోడ్డు మార్గంలో రవాణాకు ఎక్కువ సమయం పట్టడంతో పాటు ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గుల వల్ల మందులు పాడయ్యే ప్రమాదం ఉండేది. ఔషధి ఎక్స్‌ప్రెస్ ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపనుంది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పీఎం గతిశక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ ఆవిష్కరణకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. "ఇది కేవలం ఒక రైలు మాత్రమే కాదు, తెలంగాణ ఫార్మా రంగానికి ఒక లైఫ్ లైన్ వంటిది. దీనివల్ల సరైన సమయంలో, సరైన నాణ్యతతో మందులు గమ్యస్థానాలకు చేరతాయి" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భవిష్యత్తులో దేశంలోని ఇతర ఫార్మా కేంద్రాలకు కూడా ఇలాంటి రైళ్లను విస్తరించే యోచనలో ఉన్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు.

## రిచ్ కిడ్స్ కేసు: నిందితుడు జతిన్‌పై మరో పోక్సో కేసు నమోదు

రిచ్ కిడ్స్ కేసులో మరో పోక్సో కేసు నమోదు
ప్రధాన నిందితుడు అర్జున్ స్నేహితుడు జతిన్‌పై కేసు
శారీరకంగా వాడుకుని లక్షలు దోచుకున్నాడంటూ యువతి ఫిర్యాదు
గతంలో అరెస్టయినా రిమాండ్ తిరస్కరణతో బయటకు వచ్చిన జతిన్



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో సంచలనం సృష్టించిన రిచ్ కిడ్స్ ట్రాప్ కేసులో కొత్త పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు అర్జున్ స్నేహితుడైన జతిన్‌పై పోలీసులు తాజాగా మరోసారి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. జతిన్ తనను శారీరకంగా వాడుకుని, లక్షల రూపాయలు వసూలు చేశాడని ఓ యువతి తాజాగా జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు జతిన్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా, ఈ కేసులో గతంలోనే జతిన్‌ను పోలీసులు అరెస్ట్ చేసినప్పటికీ, కోర్టు రిమాండ్ తిరస్కరించడంతో అతడు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో యువతి ఫిర్యాదు చేయడంతో పోలీసులు మళ్లీ కేసు నమోదు చేశారు. సోషల్ మీడియా, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌ను వేదికగా చేసుకుని బాలికలు, యువతులను ఈ ముఠా ట్రాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడైన అర్జున్, అతడి సోదరుడు కలిసి లగ్జరీ కార్లలో షికార్లకు తీసుకెళ్లి లైంగిక దాడులకు పాల్పడేవారని, ఆ దృశ్యాలను రహస్యంగా వీడియో తీసి బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేసేవారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ నేరాల్లో నిందితులకు వారి తల్లి, మేనమామ కూడా సహకరించినట్లు తేలింది. ఈ కేసులో ఇప్పటివరకు ప్రధాన నిందితులు సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## హైదరాబాద్‌లో బాలుడిపై వీధికుక్కల దాడి.. పరిస్థితి విషమం

ఆడుకుంటుండగా విరుచుకుపడిన 10 శునకాలు
తలకు తీవ్ర గాయాలు, విషమంగా బాలుడి పరిస్థితి
అధికారులు పట్టించుకోవడం లేదంటున్న స్థానికులు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ నగరంలో వీధికుక్కలు మరోసారి బీభత్సం సృష్టించాయి. ఇంటి బయట ఆడుకుంటున్న ఓ చిన్నారిపై సుమారు 10 వీధికుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ప్రస్తుతం బాలుడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ దారుణ ఘటన బీఎన్ రెడ్డి నగర్ సమీపంలోని టీచర్స్ కాలనీలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... సిద్దిపేటకు చెందిన ఆద్విక్ అనే బాలుడు వేసవి సెలవుల కోసం టీచర్స్ కాలనీలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చాడు. సోమవారం ఇంటి సెల్లార్‌లో ఆడుకుంటుండగా, ఒక్కసారిగా 10 వీధికుక్కలు అతడిపై విరుచుకుపడ్డాయి. బాలుడి అరుపులు విన్న స్థానికులు వెంటనే అక్కడికి పరుగెత్తుకొచ్చి కుక్కలను తరిమికొట్టారు. అయితే, అప్పటికే కుక్కలు బాలుడి శరీరంపై తీవ్ర గాయాలు చేశాయి. ఈ దాడిలో బాలుడి తలపై చర్మం ఊడిపోయిందని, తీవ్ర రక్తస్రావం అయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కుటుంబసభ్యులు వెంటనే చిన్నారిని సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆద్విక్ పరిస్థితి విషమంగా ఉందని, వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిసింది. ఈ ఘటనతో కాలనీవాసులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వీధికుక్కల సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ

ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం నిర్వహించిన కేసీఆర్
పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం
పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఫోకస్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ భేటీలో స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం... జిల్లా, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, అలాగే అంతర్గత కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడానికి ఈ సంస్థాగత మార్పులు దోహదపడతాయని నాయకత్వం భావిస్తోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలి పక్షాల ప్రముఖ నేతలు పాల్గొన్నారు. హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మధుసూదనాచారి, ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, బండ ప్రకాశ్ ముదిరాజ్, వి. గంగాధర్ గౌడ్, జోగినపల్లి సంతోశ్ కుమార్, నారదాసు లక్ష్మణరావు, ఆర్. శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, టి. జీవన్ రెడ్డి, సోమా భరత్ కుమార్ గుప్తా, సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సురేశ్ రెడ్డి, మహమూద్ అలీ, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఇతర రాజకీయ సవాళ్లపై ఈ సమావేశంలో నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రభుత్వ విధానాలపై పోరాటం చేస్తూనే, ప్రజల్లోకి పార్టీని మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలను ఈ సమావేశంలో సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించాలని, అలాగే జిల్లా పర్యటనల ద్వారా క్యాడర్‌తో నేరుగా మమేకం కావాలని కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.

## పెండింగ్ డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్: మంత్రి పొంగులేటి

హైదరాబాద్‌లో ఇళ్ళ స్థలాలు ఉంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి
జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడి
విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామన్న మంత్రి



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళ రెండో రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. రెండో విడతకు సంబంధించిన విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ కోసం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి తెలిపారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem



# రూ. 30 వేల కోట్ల కపూర్ కుటుంబ ఆస్తి వివాదం..

**'మహాభారతాన్ని మించిపోయింది' అన్న సుప్రీంకోర్టు**
**రూ. 30,000 కోట్ల సంజయ్ కపూర్ కుటుంబ ఆస్తి వివాదం**
**సుప్రీంకోర్టుకు చేరిన వ్యవహారం**
**మహాభారతంతో పోల్చిన ధర్మాసనం**
**మాజీ సీజేఐ చంద్రచూడ్ మధ్యవర్తిత్వానికి అంగీకారం**
**వివాదంలో బహుముఖ కోణాలు.. పలు కేసులు**

ప్రముఖ వ్యాపారవేత్త సంజయ్ కపూర్ మరణంతో మొదలైన రూ. 30,000 కోట్ల వారసత్వ వివాదం మరింత ముదురుతోంది. కుటుంబ సభ్యుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తుండగా, ఈ వ్యవహారం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. ఇందులో నటి కరిష్మా కపూర్ పేరు కూడా ముడిపడి ఉంది. ఈ వివాదంపై విచారణ సందర్భంగా జస్టిస్ జేబీ పార్థీవాలా నేతృత్వంలోని ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "మేము ఒక ఘట్టంలోకి ప్రవేశించాం. దీని ముందు మహాభారతం కూడా చాలా చిన్నదిగా కనిపిస్తుంది" అని వ్యాఖ్యానించి, ఈ వివాద తీవ్రతను తెలియజేసింది. గతేడాది జూన్‌లో ఇంగ్లండ్‌లో పోలో ఆడుతూ వ్యాపారవేత్త సంజయ్ కపూర్ మరణించారు. కాగా, ఆయన తల్లి రాణి కపూర్ (80) నేడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కుటుంబ ఆస్తులలో కీలకమైన రఘువంశీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్ఐపీఎల్) బోర్డు ఈ నెల 18న సమావేశం కాకుండా నిరోధించాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. కోర్టు ఆదేశించిన మధ్యవర్తిత్వ ప్రక్రియను పక్కనపెట్టేందుకు ఇది ఒక మోసపూరిత ప్రయత్నమని ఆమె ఆరోపించారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 14న విచారణ జరుపుతామని ధర్మాసనం తెలిపింది. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు గత వారం సుప్రీంకోర్టు భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్‌ను మధ్యవర్తిగా నియమించిన విషయం తెలిసిందే. ఆర్‌కే ట్రస్ట్, సోనా కామ్‌స్టార్‌తో పాటు కపూర్ కుటుంబానికి చెందిన కంపెనీలకు సంబంధించిన వివాదాలను ఆయన పరిష్కరించనున్నారు. అసలు ఈ ఆర్‌కే ట్రస్ట్ చట్టవిరుద్ధమని, ఫోర్జరీ, మోసంతో దానిని సృష్టించారని రాణి కపూర్ గతంలోనే హైకోర్టులో సివిల్ దావా వేశారు. అయితే, ఈ మధ్యవర్తిత్వ ప్రక్రియలో సంజయ్ కపూర్ రాసిన వీలునామాకు సంబంధించిన వివాదం లేదు. ఆ వీలునామాపై సంజయ్ కపూర్ మూడో భార్య ప్రియా కపూర్‌కు, ఆయన రెండో భార్య, నటి కరిష్మా కపూర్‌కు పుట్టిన పిల్లలు కియాన్, సమీరా కపూర్‌లకు మధ్య వేరే న్యాయపోరాటం జరుగుతోంది. సంజయ్ కపూర్ వీలునామాను ప్రియా కపూర్ ఫోర్జరీ చేశారని పిల్లలు ఆరోపిస్తున్నారు. ఇది కాకుండా ప్రియా కపూర్‌కు, సంజయ్ కపూర్ సోదరి మందిరా కపూర్ స్మిత్‌కు మధ్య పరువునష్టం కేసు కూడా నడుస్తోంది. ఈ కుటుంబ వివాదాలు బహుముఖ కోణాల్లో కొనసాగుతుండటంతో న్యాయస్థానాలు సైతం విసిగిపోతున్నాయి. ఫిబ్రవరిలో ఢిల్లీ హైకోర్టు ఇరు పక్షాలను గౌరవంగా ప్రవర్తించాలని మందలించాల్సి వచ్చింది.



# ఓటీటీ తెరపైకి మలయాళ రొమాంటిక్ కామెడీ!

ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ .. హారర్ థ్రిల్లర్ సినిమాలను తెరకెక్కించడంలో మలయాళ దర్శకులు మంచి నైపుణ్యాన్ని కనబరుస్తూ ఉంటారు. అలాగే రొమాంటిక్ కామెడీ జోనర్ పై కూడా వాళ్లు తమ పట్టు చూపిస్తూ ఉంటారు. అలా ఆ జోనర్ వైపు నుంచి క్రితం నెలలో వచ్చిన సినిమానే 'మధువీధు'. అజిత్ వినాయక్ నిర్మించిన ఈ సినిమాకి విష్ణు అరవింద్ దర్శకత్వం వహించాడు. షరాఫుద్దీన్ .. కల్యాణి పాణిక్కర్ ప్రధానమైన పాత్రలను పోషించిన సినిమా ఇది. ఈ ఏడాది ఏప్రిల్ 23వ తేదీల థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేశారు. థియేటర్స్ వైపు నుంచి మిక్స్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, ఓ మాదిరి వసూళ్లను రాబట్టింది. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది. ఈ నెల 22వ తేదీ నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్టు సోనీ లివ్ వారు అధికారికంగా ప్రకటించారు. మలయాళంతో పాటు తెలుగు .. తమిళ .. కన్నడ .. హిందీ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి రానుంది. సాధారణంగా ఆడదిక్కు లేని ఇంటికి పిల్లను ఇవ్వకపోవడమనేది వెనుకటి నుంచీ ఉంది. ఎందుకూ అంటే అందుకు సవాలక్ష కారణాలు ఉన్నాయి. అయినా అలాంటి ఒక ఇంటికి కోడలిగా వెళుతుంది స్నేహ. అక్కడ ఆమెకి ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయి? అప్పుడు ఆమె ఏం చేస్తుంది? అనేది మిగతా కథ. హేషమ్ అబ్దుల్ వాహెబ్ సంగీతాన్ని అందించిన ఈ సినిమా, ఓటీటీ వైపు నుంచి ఏ స్థాయి ఆదరణ పొందుతుందనేది చూడాలి మరి.



# బ్రిట్నీ స్పియర్స్ కు జైలు శిక్ష

**మే నెలలో డ్రంకెన్ డ్రైవ్ కేసులో దొరికిన బ్రిట్నీ స్పియర్స్**
**ఒక రోజు జైలు శిక్ష విధించిన కోర్టు**
**571 డాలర్ల జరిమానా విధించిన న్యాయస్థానం**

అంతర్జాతీయ పాప్ సెన్సేషన్ బ్రిట్నీ స్పియర్స్ మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి ఆమె తన పాటలతో కాకుండా, ఒక డ్రంకెన్ డ్రైవ్ కేసులో శిక్ష పడటంతో వార్తల్లోకి ఎక్కారు. వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది మార్చిలో కాలిఫోర్నియాలోని వెంచురా కౌంటీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ బ్రిట్నీ పోలీసులకు చిక్కారు. ఆ సమయంలో ఆమెపై నమోదైన కేసుపై విచారణ చేపట్టిన కోర్టు, మే 4న తుది తీర్పును వెలువరించింది. కోర్టు ఆమెకు ఒక రోజు జైలు శిక్ష విధించింది. అయితే, గతంలో ఆమెను అరెస్టు చేసిన సమయంలో కస్టడీలో గడిపిన సమయాన్ని పరిగణనలోకి తీసుకుని, ఆ శిక్షను అప్పటికే అనుభవించినట్లుగా జమ చేస్తూ న్యాయమూర్తులు ఆమెకు పెద్ద ఉపశమనం కలిగించారు. జైలు శిక్ష నుంచి తప్పించుకున్నప్పటికీ, ఆమెపై కొన్ని కఠినమైన షరతులను కోర్టు విధించింది. ఆమె 12 నెలల పాటు ప్రొబేషన్ (న్యాయ పర్యవేక్షణ)లో ఉండాలని ఆదేశించింది. మూడు నెలల పాటు తప్పనిసరిగా 'సబ్‌స్టాన్స్ అబ్యూజ్ ప్రోగ్రామ్'లో పాల్గొని చికిత్స పొందాలని ఆదేశించింది. వీటితో పాటు సుమారు 571 డాలర్ల జరిమానాను కూడా చెల్లించాల్సి ఉంటుంది.